గోషామహల్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో ఎమ్మెల్యే రాజాసింగ్, గోపాల్‌జి

అబిడ్స్: గోషామహల్ చందనవాడిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం మహారాజ్ గంజ్ అర్బన్ హెల్త్ ప్రైమరీ కేంద్రం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని చేపట్టారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, రాష్ట్ర బీజేపీ కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్‌జీ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంచందర్, డాక్టర్ శశికళ, రాజేష్ సంజయ్, బజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

యాకుత్‌పురా: వైద్య విధాన పరిషత్ అధ్వర్యంలో ఈ నెల 27న శాలిబండా చందూలాల్ బేలా ప్రభుత్వ సూరజ్ భాన్ ప్రసూతి ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ వి. రజిత తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరాని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ ముఖ్యఅతిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

శాలిబండ: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఫాతిమానగర్, ఫారూఖ్‌నగర్ విద్యుత్ ఫీడర్‌ల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర 5 గంటల వరకు. ఛత్రినాక విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

రేపు రెనోవా ఆస్పత్రి ఆధ్వర్యంలో 3కె రన్

లంగర్‌హౌస్: ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని రెనోవా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం లంగర్‌హౌస్‌లో 3కె రన్ నిర్వహించనున్నామని రెనోవా ఆస్పత్రి డైరెక్టర్‌లు డాక్టర్ శివకుమార్, డాక్టర్ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌తో పాలు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్టు వారు పేర్కొన్నారు. బాపూఘాట్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి 3కె రన్ ప్రారంభించనున్నారన్నారు. బాపూఘాట్‌లో ఉదయం 6 గంటలకు ప్రారంభమై నానల్‌నగర్ వద్ద రన్ ముగిస్తుందన్నారు.

గంగమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ



లంగర్‌హౌస్: త్రివేణి సంగం పులకరించిన వేళ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గండిపేట 10 గేట్లు ఎత్తి నీరు వదలగా..హిమయత్‌సాగర్ నీరు కూడా వచ్చి లంగర్‌హౌస్ త్రివేణి సంగం వద్ద కలిశాయి. శుక్రవారం ఈ సంవత్సరం మొదటి సారి ఎక్కువ మొత్తం వరద నీటిని వదిలారు. ఓ వైపు సంగం మధ్యలో ఉన్న శివాలయం మునగగా, ఒడ్డున ఉన్న బాపూ సమాధి వరకు నీరు ప్రవహిస్తున్నాయి. దీంతో పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా భక్తులతో అక్కడ త్రివేణి సంగం గంగమ్మకు పూజలు నిర్వహించారు. గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి గంగా హారతి ఇచ్చారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



లంగర్‌హౌస్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు మొగ్గాని కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని లంగర్‌హౌస్ ధోబీఘాట్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనేక ప్రాంతాల్లో ధోబీఘాట్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజకులు గీత, పవన్, మల్లేష్, రాకేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మా.. దీవించమ్మా!



అమ్మవారిని దర్శించుకున్న మల్లేష్ దంపతులు



బేగంబజార్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేత భజరంగ్ గోప్



గుడిమల్కాపూర్ దుర్గామాత ఆలయంలో..



మహాలక్ష్మిగా సంజయ్‌నగర్ నల్లపోచమ్మ



ఉప్పగూడలో..



మహాలక్ష్మీగా మీరాలంమండి..అమ్మవారు



దీఈఓ కార్యాలయంలో.. కేఆర్.రాజ్‌కుమార్, భాస్కర్

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కనులపండువగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవార్లను మహాలక్ష్మి దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారికి కుంకుమార్చనలు, చండీహోమం, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



పూజల్లో భక్తులు



శంకర్‌బాగ్ తుల్జాభవాని ఆలయంలో.. ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్



ఇమాంపురా జైమాతాదీ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో..



జియాగూడ మహంకాళి చండీ హోమంలో.. ఆలయ చైర్మన్ గొడుగు ఆంజనేయులు



రాంసింగ్‌బడా బంగారు మైసమ్మ ఆలయంలో..



గుడిమల్కాపూర్‌లో..హోమంలో పాల్గొన్న ఆలయ అధ్యక్షుడు కట్ట నాగేందర్ తదితరులు



పూజల్లో తలసాని స్వర్ణయాదవ్, ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క



వేడుకల్లో సర్కిల్-9 డీసీ సరిత తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఆధ్వర్యంలో..

దూద్‌బౌలి: తెలంగాణలో నిర్వహించే బతుకమ్మ పండుగకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని సర్కిల్-9 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సరిత అన్నారు శుక్రవారం మొగల్‌పురా జీహెచ్ఎంసీ కార్యాలయంలో యూసీడీ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ మహిళకు బహుమతుల అందజేశారు. డీపీఓ యాదగిరి, సంతోష్‌కుమార్, ప్రసన్న లక్ష్మి సునీత తదితరులు పాల్గొన్నారు.


'బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు'



గౌరీ సతీష్

అఫ్జల్‌గంజ్: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్ పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో గౌరీసతీష్ విలేకర్లతో మాట్లాడుతూ..బీసీ రిజర్వేసన్లపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులతోపాటు విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ఇతర వర్గాల వారు నష్టాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. 22 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ విద్యార్థులకు వేలాది ఉద్యోగాలు కల్పించామన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను బోధిస్తూ వారికి ఉన్నత శ్రేణి విద్యను అందిస్తున్నామన్నారు. రైతులకు రైతుబంధు అందిస్తూ రైతులందరికీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని గౌరీసతీష్ పేర్కొన్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో మంత్రి వాకిటి శ్రీహరి తదితరులు

గన్‌ఫౌండ్రీ: జాతీయ 17వ మినీ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం నిజాం కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మంచి సహకారం అందిస్తుందని తెలిపారు. 2036లో జరిగే ఒలంపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..తెలంగాణలో హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. తెలంగాణ, అస్సాం మ్యాచ్‌తో పోటీలు ప్రారంభమవ్వగా తొలి మ్యాచ్‌లో తెలంగాణ జట్టు ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, హెచ్ఎఫ్ఐ జనరల్ సెక్రెటరి ప్రీత్ పాల్ సింగ్, తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మీరాలంమండిలోనే పోచంపల్లి పట్టు చీరల తయారీ

చార్మినార్: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో ఈసారి దసరా రోజు అమ్మవారికి చేసే వస్త్రాలంకరణ కోసం ప్రత్యేకంగా మూడు పట్టు చీరలను తయారు చేయిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో పోచంపల్లికి చెందిన వస్త్ర కళాకారులు ఈ పట్టు చీరలను తయారు చేస్తున్నారు. ఇందుకోసం శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు జరిగాయి. ఐదు రోజుల్లో ఈ పట్టు చీరలను తయారు చేయించనున్నట్లు పోచంపల్లికి చెందిన కడవేరు చంద్రశేఖర్, నోముల రాజేష్, తండ్లపల్లి శంకరయ్యలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు జరిగాయి.



పట్టు చీరల తయారీ యంత్రానికి పూజలు నిర్వహిస్తున్న గాజుల అంజయ్య తదితరులు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

చాంద్రాయణగుట్ట: నేరాల నియంత్రణకు పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా సూచించారు. ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏసీపీ మహ్మద్ జావెద్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య లతో స్థానిక నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. రికార్డ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ..శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. పెట్రోలింగ్‌ను రౌండ్ ది క్లాక్ కొనసాగించాలన్నారు.

విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి

అబిడ్స్: సాంకేతిక విద్యారంగ వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నట్లు స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలల సెక్రెటరి, కరస్పాండెంట్ కె.కృష్ణారావు పేర్కొన్నారు. విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న కృష్ణారావుకు జీ తెలుగు న్యూస్ ఆఫ్ అచ్యూవర్ అవార్డు-2025 లభించడంతో తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్ శుక్రవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ..విశ్వవ్యాప్తంగా ప్రపంచంలోని పలు దేశాల్లో తమ కళాశాలల విద్యార్థులు పలు రంగాల్లో ఉన్నత శిఖరాలలో ఉండడం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు. అవార్డు సాధించిన కృష్ణారావును పలు విద్యార్థి సంఘాల నాయకులతో పాటు పలువురు ఘనంగా సత్కారాలు చేసి అభినందించారు.

వచ్చే నెల 25 నుంచి టీపీజీఎల్ ఐదో సీజన్



సాక్షి, సిటీబ్యూరో: గోల్ఫ్ క్రీడను ప్రమోట్ చేయడంతో పాటు యువ గోల్ఫర్స్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన శ్రీనిధి యూనివర్సిటీ తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ ఐదో సీజన్ అక్టోబర్ 25 నుంచి ప్రారంభం కానుంది. దీనిలో భాగంగా ఫ్రాంచైజీల స్పాన్సర్స్, ఓనర్లతో ఆర్గనైజింగ్ కమిటీ హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించింది. కొత్త సీజన్‌లో తీసుకొస్తున్న నిబంధనలను వారికి వివరించింది. అక్టోబర్ 1న ఆటగాళ్ల వేలం జరగనుండగా..అక్టోబర్ 12న టీపీజీఎల్ 2025ను ప్రారంభించనున్నారు. అక్టోబర్ 25 నుంచి లీగ్ మ్యాచ్‌లు మొదలవుతాయని, నవంబర్ 23న గ్రాండ్ ఫైనల్ జరుగుతుందని లీగ్ కమిషనర్ సంజయ్ కంటం చెప్పారు. ఈ సీజన్‌లో మొత్తం 16 జట్లు టైటిల్ కోసం తలపడనున్నట్టు వెల్లడించారు. ఈ సీజన్‌లో ఐదు లీగ్ రౌండ్స్‌తో పాటు రెండు నాకౌట్ రౌండ్స్ జరగనున్నాయి. 2021 నుంచీ టీపీజీఎల్ ప్రయాణాన్ని లీగ్ కమిషనర్ ఫ్రాంచైజీ ఓనర్లతో పంచుకున్నారు.

కంప్యూటర్ శిక్షణా కేంద్రం ప్రారంభం



గోల్కొండ మసీదులో కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టోలిచౌకీ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

గోల్కొండ: ప్రార్థనా స్థలాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే శిక్షణ కేంద్రాలుగా మారడం అభినందనీయమని టోలిచౌకీ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండలోని ఇబాద్ ఉర్ రహమాన్ మసీదులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటువంటి కేంద్రాలు ప్రార్థనా స్థలాలపై ఉన్న అపోహలను తొలగిస్తాయన్నారు. క్రమశిక్షణతో ముందుకు వెళ్తే విజయాలు సాధించవచ్చునని నిరుద్యోగ యువతకు సరైన దిశానిర్దేశం చేస్తే జీవితంలో నిలదొక్కుకుంటారన్నారు. ప్రైవేటు శిక్షణ కేంద్రాలు ఇబ్బుడిముబ్బుడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఉచితంగా కంప్యూటర్ నేర్పించేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన మసీదు నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులుతో పాటు మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

జీఎన్ఐటీఎస్‌లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హాకథాన్



హాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థినులు

గోల్కొండ: నేటి యువత ఎంచుకున్న రంగాల్లో ఉపాధి పొందుతున్నారని స్ట్రాటజిక్ టెక్నాలజీ అండ్ బిజినెస్ కన్సల్టెంట్ కిరణ్ ఎం మూర్తి అన్నారు. శుక్రవారం షేక్‌పేట్‌లోని జీఎన్ఐటీఎస్‌లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హాకథాన్-2025 జరిగింది. జీఎన్ఐటీఎస్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 708 మంది విద్యార్థులతో కూడిన 118 బృందాలు పాల్గొన్నాయి. ప్రతి బృందం సభ్యులు తమలోని సృజనాత్మకతను చాటుతూ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.రాఘవ రెడ్డి మాట్లాడుతూ..హాకథాన్‌తో పాటు వివిధ సెమినార్‌లలో తమ విద్యార్థినులు పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్‌పర్సన్ జి.శ్రీవిద్యారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డితో పాటు జ్యూరీ సభ్యులుగా బ్రెయినో విజన్‌కు చెందిన వి.సాయి పవన్, సీనియర్ లీడ్ కన్సల్టెంట్ శరత్, ఇన్‌పిటస్ ఏఐ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు కె.మనీష్, స్మాల్ యాట్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు ఎస్.ఆరాధన, కళాశాల వివిధ హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రవక్త జీవిత చరిత్రపై పఠన పోటీలు నిర్వహిస్తాం'



సాక్షి,సిటీబ్యూరో: మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి యువతకు తెలియజేయడానికి, ఆయన జీవిత చరిత్ర పఠనాన్ని ప్రోత్సహించేందుకు రెండోసారి పోటీని నిర్వహించబోతున్నట్లు పబ్లిక్ గార్డెన్స్ రాయల్ మసీద్ ఇమామ్ మౌలానా అహ్సాన్ బిన్ ముహమ్మద్ విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. శుక్రవారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లెస్ ఆడిటోరియంలో విలేకర్ల సమావేశంలో పోటీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోటీ పేరు ప్రవక్త జీవిత చరిత్ర పఠనంగా నిర్ధారించామన్నారు. కేవలం క్విజ్ కాకుండా ఒక ప్రత్యేకమైన రాత పరీక్ష కూడా ఉంటుందన్నారు. గతేడాది సుమారు 1200 మంది ఉత్సాహంగా పాల్గొని, పోటీని విజయవంతం చేశారన్నారు. పోటీ రిజిస్ట్రేషన్ నాలుగు విభాగాలు ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు సాధారణ విభాగం పురుషులు, మహిళలు ఉంటాయన్నారు. ఉర్దూ, ఇంగ్లిష్, రోమన్ భాషల్లో ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ అక్టోబర్ 10 వరకు చేసుకోవచ్చాన్నారు. మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండవ బహుమతి టాబ్లెట్, మూడవ బహుమతి రూ.6000 విలువైన పుస్తకాలు అందేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 90321 91696, 90144 30815, 81793 54764లలో సంప్రదించవచ్చు.

పొంచి ఉన్న ప్రమాదం



చాంద్రాయణగుట్ట: గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చాంద్రాయణగుట్టలోని చెన్నకేశవ స్వామి ఆలయ గుట్ట పైనుంచి బండరాళ్లు కిందికి దొర్లుతుండడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఆలయ పరిసరాలలో చాలా మంది నివాసాలు ఉన్నాయి. నివాసాలకు ఎగువన ఉన్న గుట్ట నుంచి శుక్రవారం రాళ్లు కిందికి పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయంలో అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న వీసీ సూర్యధనుంజయ్, సుద్దాల అశోక్‌తేజ

సుల్తాన్‌బజార్: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ హాజరై యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్‌తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ, వీసీ సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ..దొరలకు, దోపిడీకి, అక్రమాలకు అన్యాయాలకు బానిసత్వానికి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ప్రిన్సిపాల్ లోకపావని, ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ రజని మాలతి, డాక్టర్ శైలజ, డాక్టర్ అమీన పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో..

గోల్కొండ: చాకలి ఐలమ్మ నేటి యువతకు ఆదర్శం అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని శుక్రవారం గుడిమల్కాపూర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవర శ్రీనివాస్‌తో పాటు భాస్కర్, సాగర్ తదితరులున్నారు.



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు